లని నా సెక్రటరీచేత అందరికి చెప్పించాను. చూడండి ఏదైనా ఉచితంగా వస్తుందంటే జనం ఎగబడతారు. అదే పది పైసలు పెట్టి కొనాలంటే ఆలోచిస్తారు. నేను ఈ ఆటోగ్రాఫ్‌ల ద్వారా వచ్చిన డబ్బు అనాథ శరణాలయాలకు ఇచ్చేస్తున్నాను. ఇది తప్పంటారా?'' అందామె.

''వెల్‌డన్! శాంతిశ్రీగారూ అంటూ విలేకరులు కాంతిశ్రీ వేపు వెళ్లారు.

—0—

# పందెం

అది లేడీస్ హాస్టల్. ఆ గదిలో నాలుగు మంచాలు వున్నాయి. గదిలో అమ్మాయిలు ఒకటే అల్లరి చేస్తున్నారు. ఎవరు ఏం మాట్లాడుతున్నారో వినపడడంలేదు. ఒక అమ్మాయి పంజాబీ డ్రస్, మరో అమ్మాయి మేక్సీ, ఇంకో అమ్మాయి చీర కట్టుకుంది. మరో చిలిపి అమ్మాయి మిడీ వేసుకుంది. ఆ గది విచిత్ర వేషధారణ ప్రదర్శనలా వుంది.

ఇంతలో ఒక అమ్మాయి దగ్గు వినపడింది. అటు చూశారు. గుమ్మంలో ఒక అమ్మాయి నిలబడి వుంది. మా అక్కయ్య రమ వుందాండి'' అందా అమ్మాయి చచ్చే సిగ్గుతో.

''ఒక గంట క్రితమే వెళ్ళిందే. నీకు కనపడలేదా?''

''ఇవాళ మొదటాటకి సినిమాకి వెళ్దాం రమ్మందండీ. మా వూరి నుండి వచ్చానండి, టిక్కెట్లు కూడా తెచ్చాను.''

''ఏ సినిమాకి''

''రాక్షసుడండి. మాకు చిరంజీవి అంటే చాలా ఇష్టం.''

"హాయ్. మీ అక్కయ్య సినిమాకు డైరెక్ట్‌గా వచ్చేస్తుందిలే. నీ దగ్గర ఎన్ని టిక్కెట్లున్నాయి?"

"ఐదున్నాయండి. ఈ గదిలో అందరికి తెమ్మందండి. నాతో కలిపి తెచ్చాను."

"ఉండు, క్షణంలో బట్టలు మార్చేసుకుంటాం. లోపలికి వచ్చి కూర్చో సారీ."

"క్షణంలో తలుపులేసి, గబగబా అందరూ తమతమ బట్టలువిప్పేసి మార్చేసుకోసాగారు.

ఆ అమ్మాయి అందర్నీ నిశితంగా పరిశీలిస్తోంది. కొత్త అమ్మాయి ఎదురుగా నగ్నంగా తయారై బట్టలు మార్చుకోడం ఇబ్బందిగా వున్నా సినిమా మీద మోజుతో వాళ్ళకు వొళ్ళే తెలియడం లేదు.

"ఓకే! వెళ్దామా" అన్నారు అందరూ—

వెంటనే ఆ అమ్మాయి తన వోణీ లాగి పారేసింది. లంగా విప్పేసింది, జాకెట్, బ్రా విప్పేసింది. ముఖానికి వున్న కవరు తీసేసింది.

"థాంక్యూ మై డియర్ యంగ్ వుమెన్."

వాళ్ళు నిశ్చేష్టులై నిలబడి వున్నారు.

"రోజూ మీ హాస్టల్‌కి ఎదురుగా నిలబడే స్టూడెంట్స్‌లో నేనూ ఒకణ్ణి. నేను మా వాళ్ళతో పందెం కాశాను. "నేను గదిలో వుండి, మీ అందరిచేత బట్టలు మార్పిస్తాను" అని. మీ అందాలు నాకు కనువిందు చేశాయి." అంటూ వాళ్ళ సమాధానం కోసం ఎదురు చూడకుండా పరుగెత్తేశాడు ఆ అబ్బాయి.

—0—